సారవకోటలో తాగునీరు అందించేందుకు ముమ్మరంగా పనులు

విశాలాంధ్ర - జలుమూరు : మండల కేంద్రం సారవకోటలో సుజల స్రవంతి పథకం ద్వారా ఇంటింటా తాగునీరు అందించాలనే ప్రభుత్వం ఆదేశాలతో గత వారం రోజులుగా మండల కేంద్రం సారవకోటలో పైప్ లైన్ వేయుటకు రోడ్లు ఇరు వైపులా పనులు జరుగుతున్నాయి. మే చివరి నాటికి లేదా జూన్ మొదటి వారానికి ఇంటింటికి తాగునీరు అందించాలని లక్ష్యంతో గుత్తేదారులు పనిచేస్తున్నారు. ప్రజలకు అందుతాదా లేదా అను సందేహం గ్రామ ప్రజలు అంటున్నారు. ఏది ఏమైనా ఈ లక్ష్యాన్ని పూర్తి చేయాలని లక్ష్యంతో అధికారులు గుత్తేదారులు శ్రమిస్తున్నారు.

అల్లూరి స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం చేద్దాం

ఏఐటీయూసీ నాయకులు తిరుపతిరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : మన్యం వీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు స్ఫూర్తితో పోరాటాలు ఉధృతం చేయాలని ఏఐటియుసి నాయకులు టి.తిరుపతి రావు పిలుపునిచ్చారు. అల్లూరి 101వ వర్ధంతి సందర్భంగా శ్రీకాకుళం పిఎన్‌కాలనీ జంక్షన్ వద్ద గల అల్లూరి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1865లో ఫారెస్ట్ చట్టాన్ని తీసుకొచ్చి ఆదివాసి కలలను కాలరాశి అడివిలో సంపదలు దోచుకుంటున్న బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా, ఆదివాసి భూములను కబ్జా చేసి వారిపై దోపిడీ దౌర్జన్యాలు సాగిస్తున్న భూస్వామ్య పెత్తందారి వర్గాలు వ్యతిరేకంగా, విశాఖ ఏజెన్సీ ప్రాంతం రంపచోదవరంలో రగిలించిన అగ్నిజ్వాలలు అగ్ని కణముల దేశం మొత్తం వ్యాపించాయని అన్నారు. అనంతరం 1947 అధికారి మార్పిడి జరిగాక భారత రాజ్యాంగంలో ఐదు, ఆరు షెడ్యూల్లో ప్రత్యేకంగా ఆదివాసీ ప్రాంతాలను వర్గీకరించి కొన్ని చట్టాలు రూ పొం దించారు కానీ ఈ చట్టాలు ఏవి ఆదివాసీలకు ఆదివాసీలపై జరుగుతున్న దోపిడీ దాడులను అరికట్టలేక పోయన్నారు. తదనంతరం దేశంలో అల్లూరి స్ఫూర్తితో సమరశీల పోరాటాలు జరిగాయని, అందులో భాగంగానే అనేక చోట్ల, అనేక ప్రాంతాల్లో అనేక రూపాల్లో పోరాటాలు రూపమే వన్ అఫ్ సెవెంటీ చట్టం అన్నారు. అటవీ హక్కుల 2006 పీసా చట్టం వచ్చాయని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతంలో గల గిరిజన గ్రామాలను ప్రత్యేక షెడ్యూల్డ్ కేటగిరీలో తీసుకొని న్యాయం చేయాలని ఆరోజు రాష్ట్రపతి ఆమోద ముద్ర వేసిన ఇప్పటికీ కూడా వారికి అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం గిరిజ నులను కొండల నుండి దూరం చేసే ప్రయత్నాలు ప్రారంభ మయ్యాయని, బహుళ జాతి సంస్థలు అడవులను కొండలను దోచిపెట్టి పరిస్థితులు దాపురించాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవి ష్యత్తులో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పల రాజు, జె.గురుమూర్తి, ఎన్ఎం.రాజు, ఎన్.హారతి, కె.నాగరాజు, వి.సత్యం, ఏ.రమణ, అప్పన్న, సోమేష్ తదితరు నాయకులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం : బుధవారం పాతపట్నం మండల కేంద్రంలో ని బి.సి కమ్యూనిటీ భవనంలో ఉచిత టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేతులు మీదుగా ప్రారంభం చేయించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు ఇది గొప్ప అవకాశం అని మూడు నెలల పాటు శిక్షణ పొందిన తర్వాత ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయడం జరుగుతుందని, మహిళలు టీం సభ్యులుగా ఏర్పడి పారిశ్రామికంగా అభివృద్ధి చెందవచ్చని పేర్కొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమం 90 రోజుల పాటు కొనసాగుతుంది. రోజుకు నాలుగు గంటల పాటు టైలరింగ్ శిక్షణ అందించనున్నారు. శిక్షణ పూర్తి చేసిన మహిళలకు సుమారు రూ.24,000 విలువైన కుట్టు మిషన్లు ఉచితంగా ఇవ్వనున్నారు. ఈ పథకం ద్వారా మహిళలు స్వయం ఉపాధిని పొందడమే కాకుండా, వ్యాపార రంగంలోకి అడుగుపెట్టి ఆర్థికంగా స్థిరపడవచ్చని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మహిళలతో పాటు స్థానిక ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ట్రై సైకిళ్లును పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోవిందరావు

విశాలాంధ్ర - హిరమండలం/పాతపట్నం : బుధవారం పాతపట్నం లోని ఎం ఆర్ సి భవనంలోని భవిత సెంటర్లో విద్యాభ్యాసం పొందుతున్న దివ్యాంగ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో సమగ్ర శిక్ష కేంద్రం నుండి మంజూరైన ట్రై సైకిల్లునుపాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు చేతులు మీదుగా బుధవారం అందజేశారు. ఎమ్మెల్యే మామిడి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య పరంగా విద్యార్థులకు అన్ని రంగాల్లో రాణించే విధంగా విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చే విధంగా ప్రణాళికలను విద్యాశాఖమంత్రి నారా లోకేష్ రూప కల్పన చేస్తున్నారని, అలాగే దివ్యాంగ పిల్లలు వారి విద్యాభివృద్ధి కోసం అన్ని రకాల సదు పాయాలు కల్పించే విధంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థులకు అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని గుర్తుచేస్తూ విద్యా వైద్య పరంగా ఈ విద్యార్థులను మిగతా విద్యార్థులతో సమానంగా పోటీపడే విధంగా వారిని తీర్చిదిద్దే విధంగా ప్రభుత్వ సంకల్పాలని విజయవంతం చేయడానికి అధికారులు కృషి చేయాలని కోరారు. దివ్యంగులు తల్లిదండ్రులు, దివ్యంగులపిల్లలు, ఎంఆర్‌సి సిబ్బంది ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

కనీస మౌలిక సదుపాయం లేని బొంతుగూడ గిరిజన గ్రామం

విశాలాంధ్ర - జలుమూరు : స్వాతంత్రం సిద్ధించి ఏడు దశాబ్దాలు దాటిన కనీస మౌలిక సదుపాయాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నామని సారవకోట మండలం బొంతు పంచాయతీ బొంతుగూడ గిరిజన గ్రామ గిరిజనులు ఆందోళన వ్యక్తపరిచారు. ప్రధాన రహదారికి ఆరు కిలోమీటర్ల దూరంలో కొండ కోనల్లో అడవి ప్రాంతంలో జీవనం సాగిస్తున్న ఆ గిరిజన కుటుంబాల బాధలు అన్నీ ఇన్ని కావు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన అభివృద్ధి గిరిజనుల సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నారు ప్రభుత్వాలు మారుతున్నాయి. పాలకులు మారుతున్న వీరికి మౌలిక సదుపాయాలు అదించడంలో విఫలమైందని విమర్శలు వస్తున్నాయి. సుమారు మూడు కిలోమీటర్ల పొడవున కాలి నడకకు కూడా రహదారి లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు త్రాగడానికి గతంలో ఎప్పుడో తవ్వించే నేల బావి తప్ప ఎటువంటి కుళాయిలు లేవని వేసవి వస్తే తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. 10 కుటుంబాలు ఉన్న ఈ గ్రామంలో ప్రాథమిక పాఠశాల లేదని ఆరోగ్యపరంగా కనీస ఆశా వర్కర్లేరని పిల్లలకు పౌష్టికాహారం అందించేందుకు అంగనవాడి లేదని అక్కడ వారు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు కొండలపై పోడు వ్యవసాయం ద్వారా చీపుర్లు సాగు చేసుకుని దేవుని సాగిస్తున్నామని దానికి కూడా ప్రభుత్వం కనీసం మద్దతు ధర ఇవ్వకపోవడం అవి దళారుపాలవుతున్నాయని అన్నారు. ఇప్పటికైనా పాలకులు సంబంధిత గిరిజన అభివృద్ధి సంస్థ అధికారులు గ్రామాన్ని సందర్శించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆ గ్రామానికి చెందిన యామోని సోని గుడియా కోరారు. ఈ గ్రామాన్ని సందర్శించాలంటే వారు తప్ప ఇతరులు ఎవరు పోలేరని గ్రామాన్ని సందర్శించేవారు అంటున్నారు. కేవలం 10 కుటుంబాల నివసిస్తున్న గ్రామాన్ని అభివృద్ధిలో అధికారులు పాలకులు చిన్న చూపు చూడడంపై అనేక విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు పాలకులు పరిశీలించిన న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

మహిళలకు ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర - పలాస : మహిళలకు ఉపాధి కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ వెలుగు కార్యాలయంలో రాష్ట్ర వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత టైలరింగ్ శిక్షణ శిబిరంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు టైలరింగ్ లో నైపుణ్యం నేర్చుకోవడం వల్ల స్వయం ఉపాధి పొందేందుకు దోహదపడుతుందని తద్వారా ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చని అన్నారు. ఈ శిక్షణ శిబిరం ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు విఠల్, లోడగల కామేశ్వరరావు యాదవ్, దడియాల నరసింహులు, జోగారావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అనుమానంతో భార్యను హతమార్చిన భర్త

విశాలాంధ్ర - సంతబొమ్మాళి/ కోట బొమ్మాళి : కోటబొమ్మాళి లో అను మానం తో భార్యను భర్త మార్చిన సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసు కుంది. కోటబొమ్మాళి ఎస్సై సత్యనారాయణ, స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం కోటబొమ్మాలిలో గత కొంతకాలంగా నర్సిపురం లక్ష్మి (33) బ్యూటీ పార్లర్ నడుపుతుంది. గత కొంతకాలం నుంచి భర్త నర్సిపురం తిరుపతి రావుతో గొడవలు పడు తున్నారు. దీంతో గొడవలు ముదిరి బుధవారం సాయంత్రం భర్త తిరుపతిరావు కత్తితో గొంతు కోసి హత మార్చాడు. వీరికి ఇద్దరు పిల్లలు పాప బాబు ఉన్నారు. ఈ మేరకు పోస్టుమార్టం నిమిత్తం కోట బొమ్మాళి కమ్యూనిటీ హెల్త్ ఆసుపత్రికి మృత దేహాన్ని తరలించినట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

గ్రంథాలయంలో భగవద్గీత శ్లోకాలు పఠనం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సంతబొమ్మాళి శాఖ గ్రంథాలయంలో కే.గుణశేఖర్ అనే విద్యార్థి భగవద్గీత శ్లోకాలను చదివి వినిపించారు. అలాగే శాఖా గ్రంథాలయం అధికారి కే.రామకృష్ణ ఆధ్వ ర్యంలో ఇండోర్ గేమ్లను ఆడించారు. ఈ కార్య క్రమంలో గ్రంథాలయ సహాయకులు బాబురావు, పాఠకులు దుర్గాప్రసాద్, విద్యార్థులు ఉన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరంలో విద్యార్థులకు ఆటలు

విశాలాంధ్ర - నందిగాం : స్థానిక శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకులు సత్తారు ఉదయకిరణ్ విద్యార్థులచే బుధవారం కుర్చీ ఆటను ఆడిపించారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు.

సకాలంలో పాఠ్య పుస్తకాలను అందజేయాలి : ఆర్జేడీ

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి పాఠ్యపుస్తకాలను సకాలంలో అందజేయాలని విద్యాశాఖ ఆర్జేడీ కె.విజయ భాస్కర్ అన్నారు. ఎచ్చెర్లలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో భద్ర పరిచిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర (స్టూడెంట్ కిట్స్) ను బుధవారం ఆయన పరిశీలించారు. విద్యా ప్రమాణాల మెరుగునకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పాఠ్యపుస్తకాలను, నోట్ పుస్తకాలను విద్యార్థులకు సకాలంలో అందించి, నాణ్యమైన ఫలితాలు సాధించేందుకు ప్రభసత్వం అన్ని చర్యలు చేపట్టిందన్నారు. ఈ మండలానికి 54,814 నోట్ పుస్తకాలు, 35,214 పాఠ్య పుస్తకాలను పంపిణీకి సిద్ధం చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఈవో ఆర్. విజయకుమారి, ఎంఈవోలు కె. వున్నయ్య, జి. రాజా కిశోర్ పాల్గొన్నారు.

అసంఘటిత కార్మికుల భద్రతా చట్టంపై అవగాహన

విశాలాంధ్ర - సోంపేట : రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ శ్రీకాకుళం వారి ఆదేశాల మేరకు సోంపేట మండల న్యాయ సేవ అధికార సంఘం మరియు సోంపేట ఆరవ అదనపు జిల్లా జడ్జి కిషోర్ బాబు అసంఘటిత కార్మికుల కొరకు స్థానిక శ్రీఅన్నపూర్ణ రాయి పద్మావతి ఇండస్ట్రీస్ కంచిలి మరియు శ్రీలక్ష్మీ ఫుడ్ ప్రొడక్ట్స్ సోంపేటలలో రెండు న్యాయ విజ్ఞాన సదస్సులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మొదటిగా మేడే గురించి తెలియజేశారు. ఇంకా అసంఘటిత కార్మికుల భద్రతా చట్టాన్ని గూర్చి తెలియజేశారు. ప్రతి కార్మికుడు ఇన్సూరెన్స్ చేయించుకోవాలని, ప్రమాదవశాత్తు ఏదైనా జరిగినప్పుడు అది ఉపయోగపడుతుందని తెలియజేశారు. కార్మికులు పనిచేసే చోట వారికి కావలసిన సదుపాయాలను ఏర్పాటు చేయించుకోవాలని, ప్రతి కార్మికుడు తమ హక్కు లను తెలుసుకొని వాటికోసం పోరాడాలని తెలియజేశారు. స్త్రీలకు పనిచేసే చోట ప్రత్యేక సదుపా యాలను ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఇంకా అసంఘటిత కార్మికుల భద్రత చట్టాన్ని 2008లో ఏర్పాటు చేశారని తెలియజేస్తూ ఆ చట్టాన్ని గురించి వివరించారు. స్త్రీ కార్మికుల కోసం ప్రత్యేక వసతులను ఏర్పాటు చేయాలని తెలియజేశారు. ఇంకా కార్మికుల చట్టాలను గురించి కార్మి కులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాస్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్, సోంపేట, డి.జగన్నాయకులు ఎడిషనల్ పిపి సోంపేట, బేసి లక్ష్మీనారాయణ, గవర్నమెంట్ లాయర్, పి.పాపినాయుడు, ఎస్సై కంచిలి మరియు సోంపేట బార్ ప్రెసిడెంట్ జి.సైలేంద్ర పాల్గొన్నారు.

ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి

విశాలాంధ్ర - సోంపేట/కంచిలి : కంచిలి మండలం బూరగాం గ్రామంలో మన్యం వీరుడు, పోరాట యోధుడు, తెలుగు వారి పౌరుషంను ప్రపంచానికి చాటి చెప్పిన విప్లవ నాయకుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి కార్యక్రమం గ్రామంలో బొట్ట శ్రీరాములు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంనకు సీనియర్ న్యాయ వాదులు మద్దు సర్వేశ్వరరావు, పిండి వెంకట రావు హాజరై నిలువెత్తు అల్లూరి సీతారామరాజు విగ్రహంనకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి బొడ్డు అప్పారావు, ఎంపీటీసీ ప్రతినిధి మద్దు వెంకటరావు, గణిత అవధాని మద్దు తిరుపతిరావు మాస్టర్ మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు ఎంతో ధైర్యంగా బ్రిటిష్ వారు మన మీద చేసిన అకృత్యాలు పైన వ్యతిరేకంగా పోరాడిన యుద్ధ పటిమను వివరించారు. ఈ కార్యక్రమంలో మద్దు వెంకటేశ్వరరావు, మద్దిల భీమారావు, కొక్కిరి రాజు, బద్రి ఢిల్లీరావు, పిల్లల లింగరాజు, మద్దిల హేమసుందరరావు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమ్మె నోటీసు

విశాలాంధ్ర - పలాస : దేశ వ్యాప్తంగా మే 20 న జరుగనున్న సార్వత్రిక సమ్మెకు మున్సిపల్ కార్మికులు సిద్ధంగా ఉన్నారని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ గణపతి అన్నారు. పలాస మున్సిపల్ కార్యాలయంలో బుధవారం మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ ఎన్ రామారావు కు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ గణపతి, యూనియన్ నాయకులు యం రవి, కె.వెంకట్ మాట్లాడుతూ లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని, కాంట్రాక్ట్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులను పర్మినెంట్ చేయాలని, రిటైర్ అయిన, చనిపోయిన వారి కుటుంబాలలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అవ్ కాస్ రద్దు చేస్తే ప్రయివేట్ ఏజెన్సీ లకు ఇవ్వొద్దని, గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు సమ్మె జరుగుతుందని, ఈ సమ్మె జయప్రదానికి కార్మికవర్గం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూనియన్ నాయకులు కె భాస్కరరావు, యస్ తిరుపతి, పాల్గొన్నారు.

రూ.1.63 లక్షలు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - పలాస : పలాస మండలం బ్రాహ్మణతర్ల గ్రామానికి చెందిన వైశ్యురాజు మణి 15 రోజుల క్రితం ద్విచక్ర వాహనంపై సోంపేట మండలం బారువ బీచ్ ఫెస్టివల్ వెళ్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. శ్రీకాకుళంలో చికిత్స పొందుతున్న వైశ్యురాజు మణికు సహాయం చేసేందుకు లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు చెప్పడంతో మణికు సహాయం చేయాలి, కుటుంబ సభ్యులకు అండగా ఉండాలనే ఉద్దేశంతో గ్రామంలో ఉన్న హెల్పింగ్ వారియర్స్ బృందం ముందుకు వచ్చి లక్ష 13,500 లు, గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులు రూ. 50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మందికి కష్ట కాలంలో ఆర్థిక సహాయం అందజేసి వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచామని చెప్పారు. కార్యక్రమంలో ఎల్.వేణుగోపాల్, ఎస్ నరేష్, ఆర్ జే ఈశ్వర్, పి.కార్తిక్, కె.అభి తదితరులు పాల్గొన్నారు.

కంబాల రాయుడు పేటలో అగ్ని ప్రమాదం

- లక్ష రూపాయలు ఆస్తి నష్టం

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : మండలం కంబాలరాయుడుపేట గ్రామములో మంగళవారం అర్ధ రాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల అగ్ని ప్రమాదం జరగడంతో .గ్రామానికి చెందిన మద్దు ధనలక్ష్మి ఇల్లు పూర్తిగా కాలిపోయింది. ఆమె పిల్లలకు పాఠశాల సెలవులు కావడం వలన హాస్టల్లో నుండి సాయింకాలమే ఇంటికి తీసుకువచ్చింది. రాత్రి భోజనం అనంతరం నిద్రిస్తున్న సమయంలో విద్యుత్ రావడం పోవడంతో పిల్లలను తీసుకుని ప్రక్క ఇంటిలో నిద్రించింది. ఉదయం లేచి ఇంటికి వచ్చి తలుపులు తీసి లోపలకు వెళ్లి చూడగా గదిలో ఉంచిన బ్యాగ్ లో పిల్లలు కోసం పీజు కట్టడానికి తెచ్చిన డబ్బులు,బట్టలు పూర్తిగా బూడిద అయిపోయాయి. ధనలక్ష్మి అగ్ని ప్రమాద విషయంను గ్రామ మాజీ సర్పంచ్ కంబాల. దానేష్ దృష్టికి తీసుకువెళ్లింది. ఆయన వెంటనే స్పందించి , వీఆర్వో అరుణకు తెలియజేయడంతో ఆమె సంఘటన స్థలాన్ని వచ్చి పరిశీలించి వజ్రపుకొత్తూరు మండల తహసీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు.అగ్ని ప్రమాదంలో సుమారు లక్ష రూపాయలు ఆస్తి నష్టం ఉంటుందని బాధితురాలు మహాలక్ష్మి తెలిపారు.ఈమె భర్త కూడ మృతి చెందారు. ఇద్దరు ఆడపిల్లలను కష్టపడి పిల్లలకు చదివిస్తుంది. నిరుపేదరాలైన మహాలక్ష్మి కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థిక సహాయం చేయాలనీ గ్రామ పెద్దలు కోరుతున్నారు. ఈ ప్రమాద సంఘటనను గ్రామ పంచాయతీ సచివాలయం కార్యదర్శి ఎన్. ఈశ్వరరావు, సోషల్ వెల్ఫేర్, కే. కృష్ణారావు పరిశీలించారు.

జనగణమన స్ఫూర్తి ప్రధాత ఠాగూర్.. గాంధీ మందిరంలో జయంతి వేడుకలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : భారత జాతీయ గీతం జనగణమన రచించి కోట్లాది మందిలో స్ఫూర్తిని నింపిన స్వాతంత్ర్య సమర యోధుడు రవీంద్రనాథ్ ఠాగూర్ అని వక్తలు పేర్కొన్నారు. నగరంలోని శాంతినగర్ కాలనీలోని గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధుల స్మృతి వనంలో నోబెల్ శాంతి బహుమతి గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ 164వ జయంతి వేడుకలు విగ్రహదాతలు శాలిహుండాం రవికుమార్, శ్రీదేవితో పాటు కమిటీ ప్రతినిధులు సంయుక్తంగా నిర్వహించారు. ఠాగూర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా గాంధీ మందిర ప్రతినిధులు సురంగి మోహన్రావు, జామి భీమశంకర్, ప్రొఫెసర్ విష్ణుమూర్తి, పైడి హరనాథరావు, నిష్టల నరసింహమూర్తి తదితరులు మాట్లాడుతూ స్వాతంత్ర్యమంలో తన రచనలు ద్వారా జాతి ఐక్యతకు ఠాగూర్ కృషి చేశారన్నారు. గీతాంజలి అనే మహాకావ్యాన్ని రచించి భారతదేశ స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. భారతదేశానికి జాతీయ గీతం అందించి ప్రతి ఒక్కరిలో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపారన్నారు. ఉగ్రవాదులపై దాడులు జరుగుతున్న భారత సైన్యానికి ప్రతి ఒక్కరు బాసటగా నిలవాలని కోరారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతంగా పూర్తిచేసి భారత కీర్తి పతాకాన్ని మరోమారు ఎగరేయాలంటూ నినాదాలు చేశారు. తొలుత ఆర్మీ మేజర్ తారకేశ్ రెడ్డి, ప్రీతమ్ రెడ్డిలను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల ప్రముఖులు డాక్టర్ పైడి సింధూర, నటుకుల మోహన్, బరాటం లక్ష్మణరావు, డాక్టర్ చింతాడ కృష్ణమోహన్, పొన్నాడ రవికుమార్, కొమ్ము రమణమూర్తి, పందిరి అప్పారావు, జేసీస్ ప్రతినిధులు బెందాళం వరలక్ష్మి, తమ్మినేని ఉషారాణి, పెంకి చైతన్య, ఠాగూర్ పాఠశాల ఉపాధ్యాయులు సత్తిబాబు, అంజిలి, హిమబిందు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

తక్కువ ధరలకే చీపుర్లు కొనుగోలు చేస్తున్న దళారులు

విశాలాంధ్ర - జలుమూరు : నిరంతరం శ్రమించి తమ కుటుంబ పోషణ కోసం కొండలపై పోడు వ్యవసాయం సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న సారవకోట, జలుమూరు మండల సరిహద్దు గ్రామాల్లో బొంతు పూనుపేట కూర్మ అనేక గ్రామాల్లో ఉన్న గిరిజనుల వద్ద అనేక ప్రాంతాల నుండి దళారులు వచ్చి చీపుర్లు కొనుగోలు చేస్తున్నారు. ఒక చీపురు కట్ట బయట 60 నుండి 70 రూపాయల వరకు అమ్మకాలు చేస్తున్నటువంటి వ్యాపారులు గిరిజనుల వద్ద కేవలం 30 రూపాయలకు అనేక ప్రాంతాల నుండి ఆ గ్రామాలకి దళారులు వెళ్తూ కొనుగోలు చేస్తు న్నారు. ఒకవైపు తక్కువ ధర మరోవైపు తప్పుడు తూనికలు తో గిరిజనులు మోసగిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా దళారులు ఆ క్షణాల్లో ఇచ్చే నగదును చూసి గిరిజనులు ఆనందంతో అందుకుంటున్నారు. ఇటువంటి దళారులపై నిఘా చేయవలసిన అధికారులు కనీసం పట్టించుకోకపోవడంపై రోజురోజుకు గిరిజన అన్యాయాన్ని గురవుతున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. దళారులు మాత్రం దర్జాగా వ్యాన్లుచ్చ, లారీలు తెచ్చి అధిక ధరలకు సుదూర ప్రాంతాల్లో అమ్ముకుంటున్నారు.

అగ్గిపిడుగు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి

విశాలాంధ్ర - ఎల్ఎన్‌పేట : స్వాతంత్ర్య సమర యోధుడు, మన్యం వీరుడు, విప్లవ జ్యోతి, తెలుగు తల్లి ముద్దు బిడ్డ, అగ్గిపిడుగు అల్లూరి సీతా రామరాజు 101 వ వర్ధంతి కార్యక్రమం ఎల్.ఎన్.పేట మండల కేంద్రంలో పాతపట్నం నకు చెందిన రామ రాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్య క్షులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మొదటిగా అల్లూరి సీతారామరాజు విగ్రహానికి జాతీయ నూలుపోగులు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముఖ్య అతిథి జడ్పి.టి.సి. కిలారి త్రినాధులు మాట్లాడుతూ రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని ఎదిరించి పోరాడిన గొప్ప యోధుడు అల్లూరి అని అన్నారు. విశిష్ట అతిథి యంబరాం సర్పంచ్ వెలమల గోవిందరావు మాట్లాడుతూ సాయుధ పోరాటం ద్వారానే స్వాతంత్ర్యం వస్తుందని నమ్మి దాని కొరకే తన 27వ ఏటనే ప్రాణాలర్పించిన మహాయోధుడు అల్లూరి సీతారామరాజు కొనియాడారు. ట్రస్ట్ అధ్యక్షులు రామరాజు, లైన్స్ క్లబ్ సర్వీస్ చైర్మన్ లైన్ డాక్టర్ ఎం.కె. మిశ్రో మాట్లాడుతూ 1924 మే 7వ తేదీన కొయ్యూరు గ్రామ సమీపాన ఏటి ఒడ్డున స్నానం చేస్తూ ఉండగా పోలీసులు చుట్టుముట్టి బంధించారనిచ చెట్టుకు కట్టి ఏ విచారణ లేకుండా బ్రిటిష్ అధికారి గుడాల్ కాల్చి చంపాడని అన్నారు. ఇంటర్మీడియట్ మండల టాపరుకు అభినందనలు... 2024-2025 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ లో అత్యధిక మార్కులు 959/1000 సాధించిన, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎల్.ఎన్. పేట విద్యార్థి నందిగాం తేజోవతి కి అభినందిస్తూ, ట్రస్టు తరుపున జ్ఞాపిక బహుకరిస్తూ, నగదు పురస్కారం, స్వామి వివేకానంద సూక్తులు పుస్తకం బహుకరించారు. పదో తరగతి మండల టాపరుకు అభినందనలు... 2024-2025 విద్యా సంవత్సరము, పదో తరగతిలో ఎల్. ఎన్. పేట మండలములో అత్యధిక మార్కులు 569/600 సాధించిన జడ్పీ.హెచ్.ఎస్. కొమ్మువలస విద్యార్థి సిమ్మ జాహ్నవి కి అభినందిస్తూ, ట్రస్ట్ తరపున జ్ఞాపిక బహూకరిస్తూ, నగదు పురస్కారం, స్వామి వివేకానంద సూక్తులు పుస్తకం బహుకరించారు.

సన్మానం... విద్యార్థుల తల్లిదండ్రులకు ట్రస్ట్ తరపున ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.వో. జి.మల్లేశ్వరి, సీనియర్ అసిస్టెంట్ వి.శ్రీనివాస రావు, ఆఫీసు సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలపై భారం ..వైకాపా నాయకులు ధ్వజం..!

విశాలాంధ్ర - పలాస : కూటమి ప్రభుత్వ పాలనలో విద్యుత్ రూపంలో ప్రజలపై భారం పడుతోందని, ప్రస్తుత పాలకులు చెప్పిందొకటి.. చేస్తున్నదొకటని కూటమి ప్రభుత్వం పాలనను ప్రజలు విశ్వసించటం లేదని వైసీపీ నాయకులు ధ్వజమెత్తారు. బుధవారం వైసీపీ కార్యాలయం ప్రగతి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసీపీ అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన, వైసీపీ పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి, వంగ సాయికృష్ణలు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 నెలల పాలనలో అనేక కుంభకోణం లోకి కూరుకుపోయిందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చక పోలేకపోతుందని ఆరోపించారు. జగన్ ఐదేళ్ల పాలనలో గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సచివాయం వ్యవస్థ నుంచి ఎన్నో చారిత్రాత్మక మార్పులు చేసి చూపించారని, 40 ఏళ్ల చరిత్ర అనే చెప్పుకునే చంద్రబాబు పాలనలో అనేక మోసాలు కనిపిస్తున్నాయని ఆరోపించారు. సంపద సష్టిస్తామని చెప్పిన చంద్రబాబు ప్రజల సంపద ఆవిరిచేస్తున్నారని ఆరోపించారు. గతంలో కేంద్ర విద్యుత్ సంస్థతో జగన్ యూనిట్ ధర రూ.2.49కు కొనుగోలు చేసి ప్రజలకు నిరంతరంగా విద్యుత్ సరఫరా చేస్తే మరో శ్రీలంక అయిపోతుందని గగ్గోలు పెట్టిన ఈ కూటమి నాయకులు నేడు ప్రేవేటు విద్యుత్ సంస్థ ద్వారా యూనిట్ ధర రూ.4.60 కొనుగోలు చేసి, ప్రజలపై రూ. 2.11 లు అదనపు భారం మోపుతున్నారని దీనికి ప్రజలకు ఏమి సమాధానం చెబుతున్నారని ప్రశ్నించారు. విద్యుత్ కొనుగోలులో కూడా తమ బినామి కంపెనీలకు అప్పగించి 11 వేల కోట్లు కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. అందులో కూడా సీలింగ్ పేరును చేర్చి ధర తగ్గినప్పుడు తగ్గించే విధంగా కాకుండా పెంచుకునే విధంగా చేశారన్నారు. కుట్టుమిషన్లు పంపిణీ అంటూ టెండర్లు పిలిచి తమకు అనుకూలంగా ఉన్న బినామి సంస్థలు మూడింటిని ఎంపిక చేసి అందులో ఎల్-1గా ఉన్న సంస్థకు ఐదు శాతం ఇచ్చి చంద్రబాబు బినామి సంస్థలు అయిన ఎల్ 2,3 లకు 95 అప్పగించారని ఆరోపించారు. వాస్తవానికి కుట్టుమిషన్, శిక్షణ కలిపి 8 వేల రూపాయలు కాగా, 23 వేల రూపాయలు టెండర్లు పిలిచి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారన్నారు. మరో మారు గెలవలేమని బావించిన కూటమి నాయకులు ప్రజలకు సంపద సృష్టించడం గాలికి వదిలి కూటమి, పెద్దలు, నాయకులకు సంపద పెంచుకోవడానికి శ్రద్ధ చూపిస్తున్నారని దీనిని ప్రజలంతా గమనిస్తున్నారని తగిన బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు బత్తిన హేమేశ్వరరావు, పలాస మండల వైసీపీ అధ్యక్షులు దువ్వాడ రవి, మందస మండల వైసీపీ అధ్యక్షులు జానకి రెడ్డి, శంకర్, ఎన్,షణ్ముఖరావు, బొడ్డు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబజార్‌లో షాపుల అద్దెకు బహిరంగ వేలం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : శ్రీకాకుళం పట్టణంలోని ఇల్లిసిపురం జంక్షన్ వద్ద నూతనంగా నిర్మించబడిన రైతుబజార్‌లో 12%౩%10 సైజు గల మూడు షాపులను ఒక సంవత్సరం పాటు అద్దెకు కేటాయించేందుకు బహిరంగ వేలం (ఓపెన్ ఆక్షన్) నిర్వహించనున్నారు. ఈ మేరకు సంయుక్త కలెక్టర్, రైతుబజార్ల చైర్మన్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. వేలం మే 16న నిర్వహించనుండగా, ఆసక్తిగల వ్యక్తులు మే 15 మధ్యాహ్నం 1 గంటలోపుగా పూర్తి వివరాలతో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. దరఖాస్తు చేసినవారికి మాత్రమే వేలంలో పాల్గొనడానికి అర్హత ఉంటుంది. వివరాల కోసం 7702545514, 9182361328 ఈ ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయాలి...

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.మోహనరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : జిల్లాలో పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.మోహనరావు, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష లు వెలమమల. రమణ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాను ఉద్దేశించి వారు మాట్లాడుతూ జిల్లాలో మూడింట రెండొంతులు వ్యవసాయం వర్షాధారంగా వుంది.అదునుకు వర్షాలు పడక వ్యవసాయం ముందుకు సాగక జిల్లా ప్రజలు నిత్యము వలసల బాట పట్టక తప్పలేదనియన్నారు.జిల్లా లో సహజసిద్ధమైన నీటి వనరులు పుష్కలంగా వున్నా,ప్రభుత్వం,ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యము వలన అవి వినియోగం లో కి రాలేదు.వంశధార, నాగావళి, మహేంద్ర తనయ, బహుదా, వంటి జీవ నదులు, మరెన్నో వూటగెడ్డలు, వాగులలో లభిస్తున్న నీరు వృదాగా సముద్రము లో కలిసిపోతుంది తప్ప ప్రభుత్వం స్పందించి నీటి ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు భూములకు నీరు ఇవ్వాలి. ధర్మవరం చెరువు ఆక్రమణలు తొలగించి మినీ రిజర్వాయరుగా చెయ్యాలి. బుడుమూరు నారాయనసాగా రము మినీరిజర్వాయ ర్ చెయ్యాలి. మందస చేపిగెడ్డ నీటిని గోపాల్సాగరంకి మళ్లించాలి, టాండ్యాం ఎత్తిపోతలు పథకం పూర్తి చెయ్యాలి. పైడిగాం ప్రాజక్టు ఆదునీకరించాలనికోరారు. ఇప్పటికే ఉన్న కొన్ని ప్రాజెక్టులు మరమ్మత్తులు గురై నీరు నిలువ సామర్థ్యాన్ని కోల్పోయాయి, కాలువలు మట్టి పెల్లలు పడి, గుర్రపుడెక్కలు పెరిగి, నీరు నడవని పరిస్థితి నెలకొన్నది. నారాయణపురం లాంటి పురాతనమైన ప్రాజెక్టులు కూడా రైతులకు సాగునీరు ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నాయి. కుడి, ఎడమ కాలువలు పూడిక పేరుక పోయి చివరి భూములకు నీరందలేదు. సాగునీరు ప్రాజెక్టులకు బడ్జెట్లో నిధులను జిల్లాలకు తగినన్ని యించడం లేదని వారన్నారు. శ్రీకాకుళం జిల్లాకి నామమాత్రపు కేటాయింపులు చేస్తున్నారని వారన్నారు. పెండింగు పాజెక్టులకు సంవత్సరానికి కనీసం గా 2000 కొట్ల రూపాయలు లైనా ఇచ్చి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని, అలాగే జిల్లా మొత్తం నీరు ఇవ్వటానికి ఇరిగేషన్ నిపుణులు చెప్పిన ప్రకారంగా పదివేల కోట్లు రూపాయలు దశలవారిగా కేటాయించితే జిల్లాలో ఉన్న నీటి వనరులను ఉపయోగించుకొని జిల్లాను శాశ్వతంగా కరువు నివారణ చేసే అవకాశం ఉంది. కావున జిల్లాకి ఆ వసరమైన నిధులువిడుదల చేసి జిల్లా పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలని వారన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతిపత్రం సమ ర్పించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా అధ్యక్ష లు వి.చంద్రరావు, కె.కొండయ్య, బి.వాసు, యం.అజయ్, ముద్దాడ. రమణరూప్ప. ఆదినారాయణ, జె.కృష్ణా రావు, అల్లు. సూర్యనారాయణ, యాన్.రంగారావు, నీలం. పాల్గొన్నారు.

నేడు ఎస్వీజే ఆవరణంలో జాబ్ మేళా

విశాలాంధ్ర - కవిటి : ఎస్విజే విద్యా సంసల ఆవరణంలో గురువారం జాబ్మేళ నిర్వహిస్తున్నట్లు కళాశాల మేనేజ్మెంటు బి.వి.వి. ప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే ఈ జాబ్మేళాలో పేరుపొందిన కంపెనీలైన జోస్ట్ మరియు హానర్ ల్యాబ్ లిమిటెడ్ కంపెనీలు రావడం జరుగుతుందని నిరుద్యోగ యువతీ, యువకులు ఈ మేళాకు ఆధార్కార్డు, ఇంటర్, డిగ్రీ, ఐటీఐ, ఒరిజినల్ సర్టిఫికెట్లు, రెండు పాస్ ఫొటోలు తీసుకురావాలని కోరారు. ఈ అవకాశాన్ని ఉద్దానంలోని నిరుద్యోగ యువతీ, యువకులు వినియోగించుకోవాలని కోరారు.

రేపు విద్యుత్ బంద్

విశాలాంధ్ర - పోలాకి : పిన్నింటిపేట సబ్ స్టేషన్‌కు మరమ్మత్తులు చేపడుతున్న నేపద్యంలో శుక్రవారం నాడు నిమ్మాడ ఫీడర్ పరిధిలో ఉన్న 40 గ్రామాలకు విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్లు టెక్కలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.శంకర్రావు తెలిపారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ప్రకటించారు. నిమ్మాడ పీడర్ పరిధిలో ఉన్న సుసరాం గుప్పెడుపేట గొల్లవానిపేట జోగంపేట కంబాల వానిపేట, వరపతి వానిపేట, మిర్యపల్లి, వన్ విష్ణుపురం, వంటిల్లుపేట, రేగుపాడు, బార్జిపాడు రెహమాన్ పురం, కోడూరు, మగతాపాడు, రాజపురం, శివరాంపురం, బొద్దాం, జీకెవలస, బెలమర, పిరియాగ్ర హారం, పాలవలస, వెంకటరత్నం పేట, దువ్వ వలస, జోన్నయ్యపేట, కాకినాడ పేట, డిఎల్ పురం, సత్తరువు పేట, కొత్తరేవు, కోవిరిపేట, సొండిపేట, పిన్నింటి పేట, చిన్నకోదూరు, బెలమర జంక్షన్ మరియు పరిధిలో గల వ్యవసాయ కనెక్షన్లకు ఆక్వా సర్వీసులకు తదితర గ్రామస్తుల వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. పోలాకి మండలములో ఏఈ శ్రీనివాసరావు నరసన్నపేట డిఇ ఆధ్వర్యంలో జరుగుతున్న పరమత్తులు జరుగుతున్న విద్యుత్ అంతరాయానికి చింతిస్తున్నామని తెలిపారు.

షిర్డిసాయి ఆలయంలో వేడుకగా ప్రతిష్ఠాపన మహోత్సవాలు

విశలాంధ్ర - నందిగాం : మండలం దిమ్మిడిజోల గ్రామంలో నూతనంగా నిర్మించి షిర్డిసాయి ఆలయ ప్రతిష్ఠాపన మహోత్సవాలు వైభవంగా జరుగుచున్నాయి. బుధవారం ఉదయం విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, వేద మంత్రోచ్చారణ తదితర పూజలను చేపట్టారు. 11.30 గంటల నుండి 1.00 గంట వరకు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం జరిపించి అనంతరం అన్న దాన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా దామోదర సంజీవయ్య 53వ వర్ధంతి కార్యక్రమం

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైమ్ : దామోదర సంజీవయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 53వ వర్ధంతి కార్యక్రమం స్థానిక సంజీవయ్య మెమో రియల్ ట్రస్ట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి ఆంధ్రప్రదేశ్ ఎస్టీ, ఎస్సీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర గౌర వాధ్యక్షులై పోతల దుర్గారావు పాల్గొని సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ దామోదర సంజీవయ్య అతి చిన్న వయస్సులోనే ఆంధ్ర రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా ఆల్ ఇండియా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు(ఏఐసీసీ)గా ఈ రాష్ట్రానికి దేశానికి ఎనలేని సేవ చేశారు. వారి ముఖ్యంత్రిగా ఉన్నప్పుడు దేశంలో ఎక్కడా లేదని విధంగా పెన్షన్ విధానం ప్రవేశ పెట్టారు. మొట్టమొదటి సారిగా 6లక్షల ఎకరాలు దళితులకు ఉచితంగా పంపిణీ చేసి వారి సామాజిక అభివృద్ధి కోసం ఎంతో కృ షి చేశారన్నారు. అంతే కాకుండా ప్రతీ శనివారం ప్రభుత్వ కార్యాలయాలు క్లీన్ అండ్ గ్రీన్ ప్రవేశపెట్టింది ఆయనే అన్నారు. విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు ప్రవేశపెట్టింది ఆయన అన్నారు. ఇలాంటి సంక్షేమ పథకాలు బడుగులకు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమానికి నిర్వహణ అధ్యక్షులు డా. గంజిఆర్ ఎజ్రా దామోదర సంజీవయ్య మెమోరియల్ ట్రస్ట్ అధ్యక్షులు. ఆయన ఆశయాలు కొనసాగించాలని, శ్రీకాకుళం జిల్లాలో ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేసిన ఘనత ఆయనకే దక్కిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ మోనటరింగ్ కమిటీ సభ్యులు దండాశి రాంబాబు, దాసరి తిరుమలరావు, దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు అంపోలు ప్రతాప్, బహుజన టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సీర రమేష్‌బాబు, ఎస్సీ, ఎస్టీ, బీసీ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బమ్మిడి వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి కలమట నారాయణమూర్తి, కార్యవర్గ సభ్యులు అనపాల మోహన్, జీవన్, కొర్లాన కొండ బాబు తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

సిరిమానోత్సవాలకు రహదారి సిద్ధం చేయాలి : ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : రోడ్డుకు అడ్డంగా ఉన్న కేబుల్స్, ఎలక్ట్రికల్ వైర్లు యుద్ధ ప్రాతిపదికన తొలగించాలని, సిరిమానోత్సవాలకు రహదారి సిద్ధం చేయాలని స్థానిక శాసన సభ్యులు గొండు శంకర్ వెల్లడించారు. ఈ నెల 6వ తేదీ నుండి వచ్చే నెల 11వ తేదీ వరకు నిర్వహించుచున్న సిరిమానోత్సవాలపై బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో ఆయన సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారులకు అడ్డంగా ఉన్న ఎలక్ట్రికల్ సర్వీసు వైర్లు, సిటీ కేబుల్ వైర్లు ఉండరాదని చెప్పారు. సిరిమానోత్సవాలకు సమయంలో రోడ్డు క్లీనింగ్ కు ట్యాంకర్లతో నీరు ఉండాలన్నారు. ఎప్పటికప్పుడు క్లీనింగ్ చేయాలని చెప్పారు. శానిటేషన్ చేయుటకు సిబ్బంది చాలక పోతే వేరే ప్రాంతం నుండి శానిటేషన్ సిబ్బందిని తెప్పించాలన్నారు. అంబులెన్స్ ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్ మళ్ళించాలని, అగ్నిమాపక శాఖ సిద్ధంగా ఉండాలని, శానిటరీ సిబ్బంది, తదితరులు ఉంటారని తెలిపారు. మూడు రోజులు తాగునీరు కొనసాగించాలని కమిటీ సభ్యులు కోరగా కనెక్షన్లకు టేప్ లు వేయించి, టేప్ లకు మోటారు కనెక్షన్లు తొలగించేందుకు అందరూ సహకరించాలని శాసన సభ్యులు చెప్పారు. టేప్ లకు మోటార్లు పెడితే మోటార్లు తీసివేయాలని ఆదేశించారు. కేబుల్స్ రోడ్డు కు అడ్డంగా ఉండరాదని చెప్పారు. ట్రాఫిక్ 80 అడుగుల రోడ్డు మీదుగా మళ్ళించేందుకు చర్యలు తీసుకోవాలని ఎస్ఐ హరికృష్ణకు చెప్పారు. అరసవల్లి వైపు మళ్ళించాలని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన కేబుల్స్, ఎలక్ట్రికల్ వైర్లు మార్చాలన్నారు. శానిటేషన్, తాగునీరు సరఫరా, జంగిల్ క్లియరెన్స్, కాలువలు మరమ్మతులు ఉంటే తక్షణమే చేపట్టాలని ఆయన ఆదేశించారు. లైట్లు లేకపోతే తక్షణమే రీ ప్లేస్ మెంట్ జరగాలన్నారు. ఏదైనా సమస్య వస్తే 20 నిమిషాల్లో హాజరయ్యేటట్లు ఉండాలన్నారు. సిరిమానోత్సవాలకు అగ్నిమాపక శాఖ, విద్యుత్, వైద్య ఆరోగ్య శాఖ, తదితర వాటిపై నోడల్ అధికారిని నియమించాలని కమీషనర్ ను ఆదేశించారు. మేజర్ ఈవెంట్ 11వ తేదీన భోజనాలు ఏర్పాటు ఉంటుందని కమిటీ సభ్యులు డిపి దేవ్ వివరించారు. మే 7 న రాత్రి 9 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు దుర్గమ్మ అమ్మవారి దేవర ఉంటుందని, మే 15 వ తేదీ మ. 2గంటల నుండి రాత్రి 10 గంటల వరకు దుర్గమ్మ అమ్మవారి అనుపు ఉంటుందని సభ్యులు పేర్కొన్నారు. మే 21వ తేదీన రాత్రి 9 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు సన్నాల పోలమ్మ అమ్మవారి దేవర ఉంటుందని, మే 25వ తేదీన మ. 2 గంటల నుండి రాత్రి 10గంటల వరకు సన్నాల పోలమ్మ అమ్మవారి అనుపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. జూన్ 2వ తేదీన రాత్రి 9 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు పెద్దమ్మ తల్లి, నూకాలమ్మ అమ్మవార్ల దేవర కార్యక్రమం ఉంటుందని, మే 10వ తేదీన మ. 2 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పెద్దమ్మ తల్లి, నూకాలమ్మ అమ్మవార్ల సిరిమానుల అనుపు ఉత్సవం ఉంటుందన్నారు. మే 11వ తేదీన మ.11గంటల నుండి భోజన కార్యక్రమాలు ఉంటాయని కమిటీ సభ్యులు డిపి దేవ్ వివరించారు. భోజనాలు రోజున పోలీసు బందోబస్తు ఏర్పాటుకు సహకారం అందించాలని కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పివివిడి ప్రసాదరావు, డిప్యూటీ డిఎంహెచ్ఓ మేరీకేథరీన్, అగ్నిమాపక శాఖ, విద్యుత్, దేవదాయ శాఖ, తదితర శాఖల అధికారులు, ఎస్ఐ హరికృష్ణ, కమిటీ సభ్యులు నక్క శంకరరావు, డాక్టర్ శివప్రసాద్, మావూరి శేఖర్, జి.పాపారావు, డి. మల్లిబాబు, కల్లేపల్లి సోంబాబు, తదితరులు పాల్గొన్నారు.

తీర ప్రాంతాల్లో అప్రమత్తం

విశాలాంధ్ర - ఎచ్చెర్ల : ఎచ్చెర్ల తీర ప్రాంతాన్ని అప్రమత్తం చేసినట్టు కళింగపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ సీఐ బి.ప్రసాదరావు తెలిపారు. తీర గ్రామాల్లో సమావేశాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే బుడగట్లపాలెం, జీరుపాలెం, కొమర వానిపేట, కొత్తముక్కాం తదితర గ్రామాల్లో సమావేశాలను నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. అపరిచిత వ్యక్తులు తీర గ్రామాల్లో ప్రవేశిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని కోరామన్నారు. అలాగే ఎలాంటి సంఘటనలు జరిగినా వెంటనే తెలియపర్చాలన్నారు.

కుట్టు మిషన్లలో రూ.257 కోట్లు కొట్టేయడానికి పథకం

విశాలాంధ్ర - కవిటి : కుట్టు పథకంలో ఏకంగా రూ.257 కోట్లు కొట్టేయడానికి కూటమిలోని ఒక కీలక నేత పథకం పన్నారని వైకాపా అధికార ప్రతినిధులు పూడి నేతాజి, కడియాల ప్రకాష్‌లు ఆరోపించారు. ఈ సందర్భంగా బుధవారం వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కూటమి. నేతల స్కాం వివరాలను బయటపెట్టారు. మహిళలు టైలరింగ్లో శిక్షణ ఇస్తామనే పేరుతో ప్లాన్ వేశారని ఆరోపించారు. టెండర్ల దశ నుండే తమ పథకాన్ని పక్కాగా అమలు చేశారని ఆరోపించారు. మొదట రూ.100 కోట్లతో ప్రతిపానలు చేసి తరువాత దాన్ని అమంతంగా రూ.257 కోట్లకు అంచనాలు పెంచేశారని అన్నారు. మొత్తంగా రూ.157 కోట్లు కొట్టేసేందుకు కూటమిలోని 'ఒక కీలక నేత పావులు కదుపుతున్నారని స్పష్టం చేశారు. టెండర్ల కేటాయింపు మొదలు శిక్షణ కార్యక్రమం వరకూ దండుకోవడానికి వీలుగా స్కీం డిజైన్ చేశారన్నారు. తక్కువగా కోట్ చేసిన కంపెనీకి టెండర్ కేటాయింపు మాని, మిగిలిన రెండు సంస్థలకు కాంట్రాక్ట్ కేటాయింపు వెనుక మతలబు ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రంలో కొన్ని చోట్ల మత్రమే. అవికూడా ప్రభుత్వ భవనాల్లోనే కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలు నడుస్తూ ఉన్నాయని వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి లబ్ది ఇవ్వకుండానే కుట్టు మిషన్లు, ఇతర పరికరాలు ఇచ్చినట్టు లెక్కల్లో చూపుతున్నారని అన్నారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా, నిబంధనలు పూర్తి విరుద్ధంగా ఇరవై ఐదు కోట్ల రూపాయలు ముందస్తు చెల్లింపునకు అంతా సిద్ధం అయ్యిందని, మంత్రి సంతకం జరిగితే బట్వాడా అయిపోతుందని ఆరోపించారు. ఇదే అంశంపై ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చే విధంగా తమ పార్టీ అన్ని రకాలుగా సంసిద్ధంగా ఉందని, ప్రజా సొమ్ములు లూటీ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు.

పాఠశాల ప్రహరీ గోడకు శంకుస్థాపన

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం లండారిపుట్టుగ గ్రామంలోని మండల పరిషత్ 15వ ఆర్థిక నిధులు రూ.2.50 లక్షలతో ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడకు ఎమ్మెల్సీ నర్తు రామారావు,ఎంపిపి కడియాల పద్మ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిషత్ నిధులతోనే పలు గ్రామాల్లో తాగునీటి బోర్లు, ఇతర మౌళిక సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవారి శేనాధిపతి ఉత్సవం

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో బుధవారం ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటి రోజు శ్రీ వేంకటేశ్వ స్వామివారి సేనాధిపతి ఉత్సవం నిర్వహించారు. మహోత్సవ సారథులైన జోస్యుల జగన్నాధ శర్మ, మావుదూరు జగదీష్ శర్మ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు, చామర్తి సత్యసాయి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో సేనాధిపతి పల్లకి సేవ ఊరేగింపు ఆలయం చుట్టూ ఉన్న వీధుల్లో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ పండితులతో స్వామి, అమ్మవార్ల బ్రహ్మోత్సవాల సంకల్పం పూజా కార్యక్రమం వైభంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆస్థాన పురోహితులు, జోస్యుల సుందర వేణుగోపాల శర్మ, జోస్యుల జగన్నాధ శర్మ, ఆలయ ధర్మకర్తలు, పొట్నూరు వీరభద్రస్వామి, పొట్నూరు కృష్ణ ప్రసాద్ కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల్లో ఉచిత మజిగ పంపిణీ

విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో బుధవారం ప్రారంభమైన బ్రహ్మోత్సవాల్లో ఈశ్వర్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు ఉచితంగా మజ్జిక పంపిణీ చేశారు. ట్రస్ట్ అధ్యక్షులు, మార్పు విజయ్‌కుమార్ ఆలయ అర్చకులకు, భక్తులకు మజ్జిక అందచేశారు. ఈ సంధర్భంగా విజయ్‌కుమార్ విశాలాంధ్రతో మాట్లాడుతూ ప్రతీ ఏడాది వేసవి కాలంలో ప్రజలకు ఉచితంగా మంచినీరు, మజ్జిక అంద చేయటం జరుగుతుందని తెలిపారు. అయితే పట్టణంలో నిర్వహించే శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో ఈశ్వర్ ఛారిటబుల్ ట్రస్ట్‌కు మజ్జిక పంపిణీ చేసే అవకాశం కల్పించినందుకు శ్రీ వేంకటేశ్వర స్వామివారికి కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్య క్రమంలో ఆలయ అర్చకులకు, పురోహితులకు, భక్తులు పాల్గొన్నారు.

జీవితాలకు రక్షణ కల్పించుకోవాలి

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : జీవనోపాధికి ఆటోలు నిర్వహించుకుంటూ ఆటో కార్మికులుగా పని చేస్తున్న వారందరూ తమ వ్యక్తిగత కుటుంబాలు, ప్రయాణీకుల బద్రతను దృష్టిలో ఉంచుకోవాలని మండల న్యాయసేవా సంఘం అధ్యక్షులు జూనియర్ సివిల్ జడ్జి పి. పరేష్‌కుమార్ అన్నారు. అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర జిల్లా న్యాయసేవా సంస్థల ఆదేశాలతో బుధవారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో న్యాయసేవా సంఘం ఆధ్వర్యంలో ఆటో కార్మికులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్మిక చట్టాల పరిధిలో ఆటో రిక్షా కార్మికులు పొందే వెసులుబాటలను వివరిస్తూ ప్రతీ ఒక్కరూ ఇన్సూరెన్స్ పథకాలను వినియోగించుకుని జీవితాలకు రక్షణ కల్పించుకోవాలని న్యాయసేవా సంఘం అధ్యక్షులు సూచించారు. కార్మికుల కోసం గ్రూపు ఇన్సూరెన్స్ సదుపాయాలు కూడా ఉన్నాయని తద్వారా కార్మికుల కుటుంబ సభ్యులకు ప్రయోజనం కల్గుతుందని తెలిపారు. నిబంధనలకు మించి ఆటోల్లో ప్రయాణీకులను తీసుకెళ్ళరాదని వారించారు. కార్యక్రమంలో యువసూర్య ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ ఎం. రాంబాబు, ఆటో, రిక్షా కార్మికులు, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ రవాణాపై కఠిన చర్యలు

విశాలాంధ్ర - ఇచ్ఛాపురం : ఇతర ప్రాంతాల నుండి అక్రమంగా మద్యం ఇతర మాదకద్రవ్యాల రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పి. దుర్గాప్రసాద్ తెలిపారు. గడిచిన వారం రోజుల్లో తమ సిబ్బంది జరిపిన దాడుల్లో 5 మద్యం కేసులు నమోదు చేయగా వాటిల్లో 3 ఒరిస్సా నాటు సారా కేసులు, నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్ కేసు 1, డ్యూటీ పెయిడ్ లిక్కర్ కేసు-1 నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అక్రమ మద్యం రవాణాకు పాల్పడిన వారిని అరెస్ట్ చేసామని అన్నారు. అక్రమ మద్యం రవాణా, గంజాయి వంటి మాదక ద్రవ్యాల రవాణా గుర్తించినా వెంటనే 1440 టోల్ ఫ్రీ నెంబరుకు సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన పేర్లు గోప్యంగా ఉంచటం జరుగుతుందని తెలిపారు.

భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలి

విశాలాంధ్ర - కవిటి : పదివ తరగతిలాగే ఉన్నత విద్యలో కూడా రానించి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని వక్తలు కొనియాడారు. ఈ మేరకు బుధవారం రాజపురం ఉన్నత పాఠశాలలో 500 మార్కులు పైబడి సాధించిన శ్రీశయన విద్యార్థులు పత్రి వినయ్, ఆనింగి అనూష, పత్రి మధు, పత్రి గణేష్లను ఆ సామాజిక వర్గ పెద్దలు, యువజన సంఘం సభ్యులు ఘనంగా సత్కరించి వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శ్రీశయన చైతన్య యువజన సంఘం సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.

9న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా



విశాలాంధ్ర - నరసన్నపేట : స్థానిక ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలో ఈనెల 9వ తేదీన మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపాల్, డా.పి.లత అన్నారు. బుధవారం ఆమె విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంటూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మేళాలో 12కంపెనీలకు చెందిన ప్రతినిధులు పాల్గొని, 615 ఖాళీలు భర్తీ చేయనున్నారని తెలిపారు. అర్హత వున్న నిరుద్యోగ యువత వారి విద్యార్హత పత్రాలు, ఆధార్‌కార్డు నకలు, బయోడేటా పత్రాలు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలతో కళాశాలకు హాజరుకావాలన్నారు. మరిన్ని వివరాలకు సెల్ నెం-9949900612, 9493290012కు సంప్రదించాలని తెలిపారు.